بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hadzrat Khalifatul Masih V  05. 02. 2021 (Telugu)**

# ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి ఖలీఫాలు  హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు గారి విశిష్టతల ప్రస్తావన.

## హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్  05. 02. 2021 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో  ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

**అష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీక లహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా  బఅదు ఫఅవూజ్ బిల్లాహి మినషైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం- అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం -మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్- ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలా జ్జాల్లీన్.**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనా నంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇలా ప్రసంగించారు:

హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్‌హు పాల్గొన్న యుద్ధాల ప్రస్తావన కొనసాగుచున్నది. ఈ క్రమంలోనే జాతుర్రికాఅ యుద్ధంలో కూడ పాల్గొన్నారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం  నజద్ ప్రాంతంలో ఉన్నటు వంటి ఘత్ఫాన్‌కు చెందిన బనూ సఅలబ మరియు బనూ ముహారిబ్ తెగలపై దాఢి చేయుటకు తమ వెంట 450 మంది మరొక కథనము మేరకు 700ల మంది అనుచరులను తీసుకొని మదీనా నుండి బయలు దేరినారు. ఆ సమయంలో మదీనాలో హజ్రత్ ఉస్మాన్‌ను అమీర్‌గా నియమించడం జరిగింది. మరొక కథనములో  హజ్రత్ అబూజర్ ఘఫ్ఫార్‌ను అమీర్‌గా నియమించినట్లు  గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం నజద్‌లోని నఖల్ ప్రాంతానికి చేరుకున్నారు. ఆ ప్రాంతాన్నే జాతుర్రిఖాఅ అంటారు. ఆ ప్రాంతంలో హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధం చేయుటకు పెద్ద సైన్యం సిద్ధముగా ఉన్నది. ఇరు వర్గాల సైన్యం ఎదురెదురు పడ్డాయి, కాని యుద్ధం మాత్రం జరుగలేదు.

తబూక్ యుద్ధం కొరకు హజ్రత్ ఉస్మాన్ చేసిన ఆర్థిక సహాయంను గూర్చి ఈ విధముగా తెలుస్తుంది. కథనాలలో ఈ విధముగా గలదు: తబూక్ యుద్ధాన్ని జైసుల్ ఉస్‌ర్ అని కూడ పిలుస్తారు. ఈ యుద్ధం కొరకు సిద్ధం కావలసిందిగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆదేశించారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ సిరియా వైపు వ్యాపార నిమిత్తం ప్రయాణానికి సిద్ధముగా ఉన్నటు వంటి తమ వంద ఒంటెల సామాగ్రిని వాటి త్రాళ్ళతో సహా హుజూర్ (స)కు అప్పగించారు. హజ్రత్ ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరల ప్రకటన చేశారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ మరల మరో వంద ఒంటెలను వాటి తాళ్ళతో పాటు హుజూర్ (స)కు అప్పగించారు. మరల మూడవ సారి హజ్రత్ ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ యుద్ధం  కోసం  సామాగ్రిని  ఏర్పాటు చేయండని ప్రకటన చేశారు. మూడవ సారి కూడ హజ్రత్ ఉస్మాన్ మరల వంద ఒంటెలను వాటి త్రాళ్ళతో పాటు హుజూర్ (స)కు అప్పగించారు. ఆ తరువాత హజ్రత్ ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం వేదికపై నుండి క్రిందికి దిగి వచ్చి ఇట్లన్నారు: మా అలా ఉస్మానిన్  మ అమిల  బఅదహు హాజిహి, మా అలా ఉస్మానిన్ మ అమిల బఅదహు హాజిహి అనగా దీని తరువాత ఉస్మాన్  ఏమి చేసిన వారిని ప్రశ్నించడం జరుగదు, దీని తరువాత ఉస్మాన్ ఏమి చేసిన వారిని ప్రశ్నించడం జరుగదు అని తెలిపారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ మరల రెండు వందల ఔఖియా బంగారాన్ని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించారు.  మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఉస్మాన్ రజి ముందుకు వచ్చి హజ్రత్  ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒడిలో ఒక వెయ్యి దీనారులు బహుకరించారు. అప్పుడు  హజ్రత్ ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒడిలో పడిన దీనారులను పరిశీలన దృష్టితో చూడసాగారు, ఆ తరువాత రెండు సార్లు మా జర్ర ఉస్మాన్ మఆమిఅల బఅద ల్‌యౌమి అనగా నేటి తరువాత ఉస్మాన్ ఎలాంటి ఇబ్బందికి గురి కారు అని చెప్పారు. మరొక కథనములో హజ్రత్ ఉస్మాన్ ఆ సందర్భములో 10వేల దీనారులను సమర్పించుకున్నట్లు గలదు. అందుకు హజ్రత్ ముమహ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ కొరకు దుఆ చేశారు.  అనగా ఓ ఉస్మాన్! నీ బహిరంగముగా, రహస్యముగా చేసిన సత్కార్యములకు అల్లాహ్ నిన్ను ప్రళయ దినము వరకు కరుణా దృక్పథంతో చూడుగాకా!. ఈ సత్కార్యముల తరువాత మరెలాంటి సత్కార్యమును వారు చేసినను వారికి ఎలాంటి ఆందోళన కల్గదు. మరొక కథనములో ఈ విధముగా గలదు: ఉస్మాన్ తబూక్ యుద్ధం కొరకు ఒకవెయ్యి

ఒంటెలను, దెబ్బై గుర్రాలను దైవ మార్గంలో అంకితం చేశారు. మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సందర్భములో ఈ విధముగా దుఆ చేశారు. ఓ ఉస్మాన్ ! నీవు బహిరంగముగా, రహస్యముగా చేసిన సత్కార్యములకు ప్రళయ దినము వరకు అన్ని రకాల సమస్యలు ఇబ్బందుల నుండి కాపాడుతూ వుండును గాకా!. ఈ సత్కార్యముల తరువాత ఏమైన పొరపాట్లు జరిగినా కూడ అల్లాహ్ తాలా వాటిని పరిగణలోకి తీసుకోడు. మరొక కథనము ప్రకారం హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఆ సందర్భములో హజ్రత్ ఉస్మాన్ కొరకు ఈ విధముగా దుఆ చేశారు. అల్లాహుమ్మ అరిజ్ అన్ ఉస్మాన ఫి అన్ని అన్హు రాజిన్. ఓ అల్లాహ్ నీవు ఉస్మాన్ పట్ల ప్రీతిని వ్యక్తపర్చుము, ఎందుకనగా నేను అతని పట్ల ప్రీతిని వ్యక్తపరుస్తున్నాను.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెల్పినారు: ఒకసారి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బయటికి విచ్చేసి ఈ విధముగా తెలిపారు: మన సైన్యం ఫలాన యుద్ధానికి వెళ్ళవలసి యున్నది. కాని విశ్వాసుల వద్ద సౌకర్యాలు లేవు. కావున మీలో ఎవరైన పుణ్యాన్ని కూడగట్టుకొను వారు ఎవరైన వున్నారా? అని ప్రశ్నించారు, అందుకు హజ్రత్ ఉస్మాన్ రజి ఆ ప్రకటనను వినగానే ముందుకు వచ్చి తమ వద్ద ఉన్నటు వంటి నగదును తీసి ముసల్మానుల ఖర్చుల కోసం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు అప్పగించారు. ఆ నగదును చూసి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉస్మాన్ స్వర్గాన్ని కొనుగోలు చేశారని తెలిపారు. అదే విధముగా మరొక సమయంలో ఒక నీళ్ళ బావి వేలం వేయబడింది. ఆ కాలంలో ముసల్మానులకు మంచి నీటి కొరత సమస్య ఉండేది. కావున ఆ సమయంలో కూడ ఎవరైన పుణ్యంను కూడగట్టుకోవాలని అనుకుంటున్నారా? అని ప్రశ్నించగా, అప్పుడు కూడ హజ్రత్ ఉస్మాన్ ముందుకు వచ్చి ఇలా విన్న వించుకున్నారు. ఓ రసూలుల్లాహ్! నేను సిద్ధముగా ఉన్నాను. ఆపై వారు ఆ నీళ్ళ బావిని కొనుగోలు చేసి ముసల్మానులకు అంకితం చేశారు. అదే విధముగా మరొక సందర్భములో కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్‌ను గూర్చి పై పదాలలోనే దుఆ చేశారు. మొత్తానికి మూడు సందర్భాలలో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహ్ తాలా అన్హును గూర్చి వారు స్వర్గాన్ని కొనుగోలు చేశారు, వారు స్వర్గానికి అర్హతను పొందినవారు అని తెలిపారు. మరొక సందర్భములో ఈ విధముగా తెలిపారు. ఓ ఉస్మాన్! అల్లాహ్ తాలా నీకు ఒక చొక్కాను ధరింపజేయును, దాంభికులు ఆ చొక్కాను నీ నుండి విప్పించాలని చూస్తారు, కాని నీవు ఆ చొక్కాను విప్పకూడదు.

హజ్రత్ అబూబకర్ ఖిలాఫత్ కాలంలో హజ్రత్ ఉస్మాన్ ప్రత్యేమైన అంశాలలో సలహాలు సంప్రదింపులు జరుపునట్టి ముఖ్య కార్యాచరణ కమిటిలో సభ్యులుగా కొనసాగేవారు. హజ్రత్ అబూబకర్ అలజడులకు కారకులైన వారిని ఎదిరించి వారిని అంతమొందించినప్పుడు ఈజిప్ట్‌పై దండయాత్ర చేయుటకు నలువైపుల ముస్లిం సేవకులను పంపాలని నిర్ణయించుకున్నారు. ఈ విషయంలో ప్రజల నుండి సలహాలు సంప్రదింపులను కోరారు. కొందరు అనుచరులు తమ తమ అభిప్రాయాన్ని విన్నవించు కున్నారు, అయినా కూడ హజ్రత్ అబూబకర్ మరల సలహాలు ఇవ్వండని కోరినారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ ఇలా విన్నవించుకున్నారు: మీరు ఈ ధర్మమును అనుసరించువారి శ్రేయస్సు కోరువారు, కరుణించువారు, కావున మీరు సాధారణ ప్రజల శ్రేయస్సు ఏ వ్యవహారంలో బాగుంటుందని భావిస్తారో ఆ నిర్ణయాన్ని పటిష్టముగా అమలు పర్చండి. ఎందుకనగా మీ పట్ల ఎలాంటి దురాభిప్రాయమును ఎవరు కల్గిలేరు. అప్పుడు హజ్రత్ తల్హా, హజ్రత్ జుబైర్, హజ్రత్ సఅద్, హజ్రత్ అబూఉబైదహ్ హజ్రత్ సఅద్ బిన్ జైద్ అదే విధముగా సమావేశములో ఉన్నటువంటి ముహాజిర్లు మరియు అన్సార్‌లు అందరు హజ్రత్ ఉస్మాన్ సత్యాన్ని పలికినారు అని కొనియాడారు. మీరు దేనినైతే మంచిదని భావిస్తున్నారో దానిని ఆచరించండి, మేము అట్టి కార్యక్రమాలను వ్యతిరేకించము, ఎలాంటి ఆరోపణలు చేయము అని సమాధానమును ఇచ్చారు. హజ్రత్ అవాన్ బిన్ సయీద్ తరువాత బెహ్‌రైన్‌కు గవర్నర్‌గా ఎవరిని నియమించాలని హజ్రత్ అబూబకర్ తమ అనుచరులతో సలహాలు సంప్రదింపులు తీసుకున్నప్పుడు హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ "బెహ్‌రైన్‌కు ఎవరినైతే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం గవర్నర్‌గా నియమించారో ఆ వ్యక్తినే మీరు కూడ గవర్నర్‌గా నియమించండి, అక్కడి వారు ఇస్లాంను స్వీకరించుటకు, విధేయతను ప్రదర్శించుటకు వారే కారకులైనారు, పైగా వారు ఆయా ప్రాంతాల వారిని బాగా గుర్తు పట్టుతారు" అని తెల్పినారు. వారే అలా బిన్ హజ్రమీ, అందుకు హజ్రత్ అబూబకర్ అలా బిన్ హజ్రమీని బహరైన్‌కు పంపించుటకు సుముఖతమును, ఏకాభిప్రాయమును చూపారు.

హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు ఖిలాఫత్ కాలంలో ఒకసారి వర్షం కురవ లేదు. ప్రజలు హజ్రత్ అబూబకర్ సన్నిధిలో సమావేశమైనారు. ఆపై "ఆకాశం వర్షంను కురిపించడం లేదు, నేల పంటలను పండించడం లేదు. ప్రజలు చాలా తీవ్రమైన ఇబ్బందులలో చిక్కుకున్నారు" అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ అబూబకర్ రజి ఇలా అన్నారు: మీరు వెళ్ళండి, సహనంను పాటించండి, సాయంత్రము వరకు అల్లాహ్ తాలా మీ బాధలను దూరం చేయును. అంతలోనే హజ్రత్ ఉస్మాన్ గారి వంద ఒంటెల వ్యాపార బృంధం గోధుమలను లేక బహుశా ఆహార పదార్థాలను తీసుకొని సిరియా నుండి మదీనాకు చేరుకున్నాయి. ఆ విషయాన్ని తెలుసుకొని ప్రజలు హజ్రత్

ఉస్మాన్ ఇంటికి చేరుకొని తలుపులు తట్టారు. హజ్రత్ ఉస్మాన్ బయటికి వచ్చి ప్రజలను కలిసారు. ఆపై మీకు ఏమి కావాలి? అని అడిగారు. అందుకు ప్రజలు “ మీ వద్ద బంధాగారం ఉన్నట్లు మాకు తెలిసింది. కావున మీరు దానిని మాకు విక్రయించండి, ఫలితముగా మేము ఆ సామాగ్రిని పేదలు మరియు అభాగ్యులలో పంచిపెటెదము” అని విన్నవించుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ “ మీరు నాకు ఎంత లాభాన్ని ఇస్తారో చెప్పండి ”అని అడుగగా, అందుకు ఆ వ్యాపారులు మరియు ప్రజలకు పంచి పెట్టుటకు వచ్చినటు వంటి ధనవంతులు పది రూపాయలకు బదులుగా 12 చెల్లించెదము అని సమాధానం ఇచ్చారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ నాకు ఇంత కన్న ఎక్కువ లాభం దొరకుతుంది అని అన్నారు.అందుకు వ్యాపారులు ఇలా అన్నారు: ఓ అబూ ఉమర్! మదీనాలో మేము గాకుండా మరే వ్యాపారులు లేరు, అలాంటప్పుడు నీకు మాకన్న ఎక్కువ లాభంను ఎవరు ఇస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. అందుకు హజ్రత్ ఉస్మాన్ అల్లాహ్ అని సమాధానం ఇచ్చారు. ఆపై అతడు ప్రతి దిర్హముకు 10 రెట్లు ఎక్కువగా ఇస్తానని వాగ్దానం చేశాడు. ఒక దిర్హముకు బదులుగా 10 దిర్హములను ఇచ్చును. కావున మీరు అంతకన్న ఎక్కువగా ఇవ్వగలరా? అని అడిగారు. అందుకు ఆ వ్యాపారులు లేదు, మేము 10కి బదులుగా 12 మాత్రమే ఇస్తాము అని చెప్పారు. అప్పుడు హజ్రత్ ఉస్మాన్ అలా అయినచో నేను అల్లాహ్‌ను సాక్షిగా నిలబెట్టుచూ ఈ సామాగ్రినంతయు పేద ముస్లింలకు మరియు నిర్భాగ్యులకు పంచిపెడుతాను అని అన్నారు. అనగా తమ వద్ద ఉన్న గోదాములో ఉన్నటు వంటి సామాగ్రిని కేవలం పేదలలో ఎలాంటి వెల లేకుండా పంచి పెడుతాను అని అన్నారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ మరల ఇలా తెల్పినారు: ఏ రోజు ఆ ఆహార పదార్థాల సామాగ్రిని దానధర్మాలుగా పంచిపెట్టడం జరిగిందో ఆ రోజు రాత్రి నేను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను స్వప్నంలో చూశాను. హుజూర్ (స) ఒక అరబ్బేతరుని గుర్రంపై స్వారి చేయుచున్నారు. ఆ గుర్రము చాలా బలంగా ఉన్నది. హుజూర్ (స) దుస్తువులు తేజస్సుతో నిండి యున్నవి. వారి కాళ్ళు తేజస్సుతో నిండి యున్నవి, వారి చేతిలో ఉన్నటు వంటి చేతి కర్ర కూడ తేజస్సుతో నిండియున్నది. పైగా వారు తొందరలో ఉన్నారు. ఆ క్రమంలో నేను హుజూర్ (స)తో ఇలా అన్నాను: ఓ రసూలుల్లాహ్! నేను మిమ్ములను కలవాలని మీతో మాట్లాడాలని ఎంతో ఉత్సాహంగా ఉన్నాను. కాని మీరు ఇంత త్వరగా ఎక్కడికి వెళ్ళుచున్నారు అని అడిగాను. అందుకు హుజూర్ (స) ఓ ఇబ్నే అబ్బాస్! ఉస్మాన్ ఒక ధాన ధర్మ కార్యక్రమమును నిర్వహించారు. అల్లాహ్ తాలా దానిని స్వీకరించాడు. స్వర్గంలో వారి వివాహం చేశాడు, మమ్ములను వారి వివాహపు విందుకు ఆహ్వానించడం జరిగింది అని సమాధానం ఇచ్చారు.

హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్‌ను గూర్చి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఒక భవిష్యవాణి గలదు. హజ్రత్ జాబిర్ బిన్ అబ్దుల్లాహ్ ఇలా ఉల్లేఖించారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు: ఈ రోజు ఒక సత్పుర్షునికి ఒక కల చూపించడం జరిగింది. హజ్రత్ అబూబకర్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కలిపినారు. హజ్రత్ ఉమర్‌ను హజ్రత్ అబూబకర్‌తో కలిపినారు. హజ్రత్ ఉస్మాన్‌ను హజ్రత్ ఉమర్‌తో కలిపినారు. హజ్రత్ జాబిర్ మరల ఇలా తెలిపారు: మేము రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధిలో నుండి వస్తున్నప్పుడు మేము ఇలా భావించుకుంటూ వచ్చాము, సత్పుర్షులనగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం. కొందరు మరి కొందరితో కలిసి పోవడం అనగా వీరే ఆ వ్యవహారమును అనగా ధార్మికమును పర్యవేక్షకులవుతారు. ఆ ధర్మముతోనే అల్లాహ్ తాలా మన దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అవతరింపజేశారు.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి హజ్రత్ ఉమర్ మరణం మరియు హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ ఎన్నిక కొరకు ఏర్పడిన విధానంను గూర్చి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్‌పై జరిగిన దాడి తర్వాత వారు కొంత కోలుకున్నప్పుడు ప్రజలు వారితో పదే పదే ఎవరినైనా ఖలీఫాగా నియమించండని మనవి చేసేవారు. కాని వారు నిరాకరించేవారు. ఒక రోజు వారు వేదికపైకి వచ్చి కొన్ని విషయములు తెలిపిన తర్వాత ఇట్లనిరి. ఒక వేళ నేను మృతి చెందినచో మీరు ఈ ఆరుగురు వ్యక్తులను ఆశ్రయించండి. వారి పట్ల దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం రాజీగా వున్న స్థితిలో వారిని వదిలిరి. వారు హజ్రత్ అలీ, హజ్రత్ ఉస్మాన్, హజ్రత్ జుబైర్, హజ్రత్ తల్హ, హజ్రత్ సాద్, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ పేర్లను ప్రస్తావించి, అబ్దుల్లాహ్ మీకు తోడుగా వుండును. కాని ఆ ఖిలాఫత్‌లో అతనికి ఎలాంటి హుక్క వుండదనిరి.

హిజ్రి 23వ సం॥ 29 జిల్ హజ్జ తేదీన సోమవారము రోజున హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ బైఅత్ చేయబడెను. హజ్రత్ ఉస్మాన్ ఖలీఫా అయినప్పుడు హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మస్వూద్ ఇట్లనిరి. మిగిలిన వారిలో ఉత్తమోత్తమ వ్యక్తిని మేము ఎన్నుకున్నాము. మేము ఈ ఎన్నికలో ఎలాంటి పొరపాటుకు పాల్పడలేదు. హజ్రత్ ఉస్మాన్ ఖలీఫాగా ఎన్నికైన తర్వాత మొదటి ఉపన్యాసము చేశారు.

బదర్ బిన్ ఉస్మాన్ తమ చిన్నానతో ఇట్లు ఉల్లేఖించారు. అభిప్రాయ సమితి సభ్యులు హజ్రత్ ఉస్మాన్ బైఅత్ చేసిన తర్వాత వారు అందరికంటే ఎక్కువ బాధలో వున్న పరిస్థితిలో వారు బయటకు వచ్చిరి. అనంతరం వారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వేదికపైకి వచ్చి, ప్రజలతో ప్రసంగించిరి. వారు అల్లాహ్ తఆలా కీర్తి ప్రశంసలు ప్రస్తావించి,

పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై దురూద్ పంపిరి. అనంతరం ఇట్లనిరి. మీరున్నటువంటి గృహమును నిశ్చయముగా వీడిపోదురు. అనగా ఈ ప్రపంచము. మీరు మీ ఆయువుల చివరి కాలములో వున్నారు. కనుక మృత్యువు రాక ముందే చేయగలిగిన పుణ్యములను చేయండి. ఈ శత్రువు ఉదయం లేదా సాయంత్రము మీపై దాడి చేయుటకు వచ్చును. జాగ్రత్త! ప్రపంచము మోసము, కుట్రపూరితమైనది. కావున ఈ ప్రాపంచిక జీవితము మిమ్ములను మోసము చేయకూడదు. అత్యంత మోసకారి అయిన షైతాన్ మిమ్ములను అల్లాహ్ తఆలా గురించి మోసము చేయకూడదు. గతించిన ప్రజల నుండి గుణపాఠము నేర్చుకోండి. అనంతరం సంపూర్ణ రీతిలో ప్రయత్నించండి. నిర్లక్ష్యము వహించకూడదు. ఎందుకనగా అల్లాహ్ తఆలాకు మీ విషయములన్నియు తెలుసు. భూమిని త్రవ్వి, దానిలో నిర్మాణములు చేపట్టి, దాని నుండి సుదీర్ఘ కాలము వరకు లబ్ది పొందిన ప్రాపంచీకులు ఇప్పుడు ఎక్కడున్నారు. అది వారిని తీసి బయట పడ వేయలేదా? ప్రపంచమును అల్లాహ్ తఆలా ఎక్కడ పడేసెనో మీరు కూడ దానిని అక్కడే పడవేయండి. పరలోకమును కోరండి, పరలోకమును ఆశించండి.

హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో లభించిన విజయముల గురించి ఇప్పుడు ప్రస్తావించెదను. హజ్రత్ ఉస్మాన్ ఖిలాఫత్ హయాంలో అల్లాహ్ తఆలా ముస్లిములకు ఈ క్రింది విజయములను ప్రసాదించెను. అఫ్రీకా విజయము. ఇవి అల్‌జజాయిర్, మరాకిష్ ప్రాంతములు. ఉందులస్ విజయము. స్పెయిన్ 27 హిజ్రి. ఖుబ్రస్ విజయము. సాయిప్రస్ 28 హిజ్రి, తబ్రిస్తాన్ విజయము 30 హిజ్రి. సవారీ విజయము, ఆర్మీనియా విజయము. ఖరాసాన్ విజయము 31 హిజ్రి. రోమ్ నగరముల వైపు పయనము. మురూర్, రూస్, తాల్ఖాన్, ఖర్యాబ్, జోజాన్, తఖారిస్తాన్ విజయములు. బల్ఖ్ ఖరాద్ యుద్ధములో విజయము. ఇంకా హజ్రత్ ఉస్మాన్ కాలములో భారత దేశము వరకు ఇస్లాం చేరినదనే ప్రస్తావన సైతం గలదు.

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. ముమ్ముందు కూడ ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్. నేడు కూడ నేను దుఆ వైపు సూచించదలచితిని. పాకిస్తాన్ అహ్మదీయుల కొరకు దుఆలు చేస్తుండండి. అల్లాహ్ తఆలా వారి పిరిస్థితులను మెరుగుపరచుగాక! పాకిస్తాన్‌లో నివసిస్తున్న అహ్మదీయులకు కూడ దుఆల కొరకు అనుగ్రహించుగాక! తమ సవరణ కొరకు కూడ అనుగ్రహించుగాక! అల్లాహ్ తఆలాతో సంబంధము పెంచుకొనుటకు అనుగ్రహించుగాక! ఈ అంధకార రోజులను అల్లాహ్ తఆలా త్వరగా ప్రకాశవంతమైన రోజులలో మార్చుగాక! అక్కడి అహ్మదీయులను స్వంతంత్రంగా తమ విధులను నిర్తహిస్తున్నట్లు మనము చూచెదము గాక!

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వన తవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వమిన్ సయ్యిఆతి అఅమాలినా మన్ యహ్‌ది హిల్లాహు ఫలా ముజిల్ల లహు వమన్ యుజ్‌లిల్‌హు ఫలా హాదియ లహు వనష్‌హదు అన్ లా ఇలాహ ఇల్లల్లాహు వనష్ హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహ్మకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్ ఉజ్‌కురుల్లాహ్ యజ్‌కురుకుం వద్‌వూ హు యస్తజిబ్‌లకుం వల జిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
| --- | --- |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |
| ............................................. | ............................................. |